# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 29 | మార్చి | 2025 | పేజీలు: 5






## రంజాన్ తోఫా పంపిణీ

మందమర్రి, మార్చి 28 (ప్రజాజ్యోతి): మందమర్రి ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణ సిఐ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా నిరుపేదలకు శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరు కలిసి మెలిసి ఉండే రంగుల హరివిల్లు కోల్ బెల్ట్ ప్రాంతం అని అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో నిరుపేదలకు తొఫా అందించిన ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులను అలాగే స్వచ్ఛంద సంస్థకు సహకరించిన దాత దాడి రాజు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గండ్ల సంజీవ్ ,మండల అధ్యక్షుడు సకినాల శంకర్, జవిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎండి ఇసాక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి మండలంలో సివిల్ రైట్ డే

## తప్పకుండా చేపట్టాలి

**అంబేద్కర్ భవనాల నిర్మాణం జరగాలి..**

**భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్**



**వాంకిడి, మార్చ్ 28( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే ను నిర్వహించడలేదని,ప్రతి నెల 30న తప్పకుండా నిర్వ హించాలని,అందులో మండల స్థాయి అధికారులందరూ పాల్గొనే విధంగా చారలు తీసుకోవాలని,అదేవిధంగా ప్రతి మండలంలో అంబేద్కర్ భవన%శీ% నిర్మించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను కోరినట్లు జిల్లా ఎస్సి ఎస్టి కమిషన్

..మిగతా 2లో

## కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటే

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్,బిజెపిలు ఒకటేనని బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి లు మరోసారి రుజువు చే శారని, దానికి నిదర్శనంగా క రీంనగర్ లోని కొత్తపెల్లి గ్రామం లో మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్ 7 ఎకరాలు ప్రార్థన స్థలాని కి కేటాయించగా కేంద్రమంత్రి బండి సంజయ్ లేక తో సీఎం రేవంత్ రెడ్డి తక్షణం మంజూరు పత్రాన్ని నిరాకరించడం జరిగిం దని, బిజెపి కాంగ్రెస్ ఒకటిగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొ న్నారు. శుక్రవారం అదిలాబా ద్ పట్టణంలోని కేఆర్కే కాలనీ లో ముస్లిం మైనార్టీలు మత పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మైనార్టీ నాయకులు జోగు రామన్న కి ఘనంగా

..మిగతా 2లో

## వేసవిలో కరెంటు ఇబ్బందులు

**పది నిమిషాలకు ఒకసారి... కరెంట్ కట్ కట్**

**వాంకిడి, మార్చ్ 28( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మండల కేంద్రంలోని వివిధ వాడాలో పది నిమిషాలకు ఒకసారి కరెంట్ సప్లై ఆగిపోవడంతో, గ్రామ ప్రజలు వేసవికాలంలో తీవ్ర ఇబ్బందిని పాల్పడుతున్నారు, విద్యుత్ అధికారులకు పదేపదే చరవాణి ద్వారా తెలియజేసిన, పట్టించుకునే నాధుడు, లేడు, ఒక వైపు పదో తరగతి పరీక్షలు, తదనంతరం మీ సేవలో కరెంట్ కట్ లతో రెవెన్యూ కార్యాలయం నుండి మీ సేవలు వరకు ప్రజల తిరుగుతూ తిరుగుతూ. అలసి పోతున్నారు, మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో ఇలాంటి పరిస్థితి ఉంటే, మండలంలోని 28 గ్రామపంచాయతీ పరిస్థితుల్లో ఎలా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ సిబ్బంది మేల్కొల్వాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



### అక్రమ వసూళ్లకు పాల్పడితే

## ఉపేక్షించేది లేదు

ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి

గ్రామ అభివృద్ధి పేరుతో విడిసి లు,

ప్రైవేటు సంస్థలు వసూళ్లకు

పాల్పడితే కేసులు నమోదు

జైనథ్ మండలం సాంగ్వి గ్రా మంలో

ఇసుక ట్రాక్టర్ వద్ద డ బ్బులు వసూలు

చేసిన వ్యక్తి, విడిసి పై కేసు నమోదు





## అరిగెల ఆధ్వర్యంలో
# ఇఫ్తార్ విందు

**ఆసిఫాబాద్: మార్చ్ 28 ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం అరిగెల నివాసంలో భాజపా సీనియర్ నాయకులు,వన్ నేషన్ వన్ ఎలక్షన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తమ పండగలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు,గత 30 సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విందులో మైనార్టీ మత పెద్దలు రఫిక్ జీవాని,ఫయాజ్,అలీ బీన్ అహమద్,మషీర్, నజీర్,నిజాం, నాసర్,తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి బైండోవర్

**మందమర్రి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** మందమర్రి గుడుంబా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తిని శుక్రవారం తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన మందమర్రి పోలీసులు. పట్టణంలోని దొర్ల బంగ్లా ప్రాంతంలో మానుపాటి సంపత్ సారాయి అమ్ముతుండగా ఎఎస్ఐ మాజీద్ ఇతర సిబ్బందికి పట్టుబడినట్లు సంపత్ వద్ద రెండు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



## ప్రతి మండలంలో సివిల్ రైట్ డే
# తప్పకుండా చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

డివిఎంసి సభ్యులు,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులను కలిసి షాల్వ, బొకే తో సన్మానించి వినతి పత్రం అందేచేసినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో జరిగే ఎస్సీ, ఎస్టీ కేసులను డీవీఎంసీ సభ్యులకు సమాచారం ఇవ్వాలని,అదేవిధంగా ఇలాంటి కేసుల్లో పోలిస్ స్టేషన్ బెల్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన పర్గోన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు లు జారగకుండ ఎస్సీ,ఎస్టీ వాడల ల్లో కాకుండా ఇతరులు నివాసం ఉంటున్న వాడల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కేశవ్ రావు మాదిగ,గోపాల్ నాయక్,గణేష్,వెంకటేష్,గంగుబాయి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో
# బాటని విస్తృత ఉపన్యాసం

### హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. జగ్ పాల్
### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ హర్షం




**బెల్లంపల్లి, మార్చి 28(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం బాటనీ విస్తృత ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. బాటనీ అధ్యాపకులు దుర్గం తిరుపతి, ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె జగ్ పాల్ హాజరయ్యారు. జీవ సాంకేతిక శాస్త్రం బయోటెక్నాలజీ అనే అంశంపై బాటనీ విద్యార్థులకు విస్తృత ఉపన్యాసం ఇచ్చారు. దీనికి సంబంధించి అనేక విషయాలు విద్యార్థులతో చర్చించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మరియు అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ వృక్ష శాస్త్ర విభాగ అధిపతి దుర్గం తిరుపతి బాటని అధ్యాపకురాలు పిట్టల సంధ్య , అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటే

మొదటి పేజీ తరువాయి...

సత్కరించారు. అనం తరం వారితో కలిసి ప్రత్యేక ప్రా ర్థనలు చేసి ఇఫ్తార్ విందును ప్రారంభించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి 17 కోట్ల రూపాయలను వెచ్చించి మస్జి త్ లతోపాటు కబ్రస్థాన్ లను. మైనార్టీ గురుకులాలు ఏర్పా టు చేసుకోవడం జరిగిందని అన్నారు. కె ఆర్ కే కాలనిలో కబ్రస్థాన్ తో పాటు లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కెసిఆర్ ప్రత్యేక చొరవ తో మైనార్టీ కుటుంబాలు ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను జరుపుకునేలా రంజాన్ తోఫా ను సైతం అందించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు సాజిదుద్దీన్, అజార్, అక్బర్, ముబారక్, షాదుల్లా, ఖ య్యూం. దేవుదాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడితే
# ఉపేక్షించేది లేదు

### ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి
### గ్రామ అభివృద్ధి పేరుతో విడిసి లు, ప్రైవేటు సంస్థలు వసూళ్ల కు పాల్పడితే కేసులు నమోదు
### జైనథ్ మండలం సాంగ్వి గ్రా మంలో ఇసుక ట్రాక్టర్ వద్ద డ బ్బులు వసూలు చేసిన వ్యక్తి, విడిసి పై కేసు నమోదు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజాజ్యోతి)** చట్టానికి వ్యతిరేకంగా డబ్బు లు వసూలు చేసిన వారిపై పో లీసు కేసులు నమోదు చేయ బడతాయని ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చ రించారు. గ్రామ అభివృద్ధి పే రుతో చట్ట వ్యతిరేకంగా ఎవరి వద్దనైనా గ్రామ అభివృద్ధి కమి టీలు, వ్యక్తులు కానీ డబ్బులు వసూలు చేసిన వారిపై ఎక్స్ ట్రాషన్ కేసులు నమోదు చేయ బడతాయని ఆదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు సం స్థలు, వీడీసీ లు ఎవరైనా డ బ్బులు వసూలు చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చే య బడతాయని హెచ్చరించా రు. జైనథ్ మండలం సాంగవీ గ్రామం శివారు పెన్ గంగా నుం డి ప్రభుత్వ పనుల నిమిత్తం ట్రాక్టరు లో ఇసుక తీసుకు వెళ్తుండగా సాంగ్వి విలేజ్ డెవ ల ప్ మెంట్ కమిటీ పేరుతో చక్రి అను వ్యక్తి 300 రూపాయలు బలవంతంగా ట్రాక్టర్ డ్రైవర్ వ ద్ద నుండి తీసుకున్నట్లు, ట్రాక్ట రు డ్రైవర్ షఫీ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వద్ద కానీ అక్రమ వసూ ళ్ళకు పాల్పడి నట్లయితే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయ బడతాయని హెచ్చరిం చారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ .56/2025, %ఖ/సావషి. 308(2) తీ/ష 3(5) దీచీూ ( 384 తీ/ష 34 ప్రాజ%) తో జైనథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు.

# అదిలాబాద్ అడిషనల్ డిఆర్డిఓగా జాదవ్ గోవిందరావు



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ అడిషనల్ డి ఆర్ డి ఏ గా శుక్రవారం జిల్లాకేంద్రం లోని పిడి ఛాంబర్ లో పిడి డి ఆర్డిఓ రాథోడ్ రవీందర్ కు పుష్పగుచ్చం అందించి పదవి బా ధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా పిడి డిఆర్డి ఓ రాథోడ్ రవీందర్ ఆదిలాబాద్ జిల్లా ఎ డిషనల్ డిఆర్డిఓ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన జాద వ్ గోవిందరావు పిడి రవీందర్ రాథోడ్ అభినందించారు. గత సంవత్సరం కింద భూపాలప ల్లి జిల్లాలో అడిషనల్ డిఆర్డిఓ గా విధులు నిర్వహిస్తున్నారు. గోవిందరావు ఒక ఏడాది కాలం పాటు ఓడి అన్ డ్యూటీ కింద ఆదిలాబాద్ జిల్లాకు అడిషన ల్ డిఆర్డిఓ రావడం జరిగింది. ఐకెపి డి ఆర్ డిఏ లో సీనియర్ అధికారిగా డిపిఎం పీఎం గా ఏపీడిగా నిజామాబాద్, నిర్మ ల్, ఉట్నూర్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి లో ఏపీ డిగా విధులు నిర్వహించిన అ నుభవం ఉన్న అధికారిగా గు ర్తింపు ఉంది. 2001 సంవత్స రంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు చేతుల మీదు గా 2001 జూన్ 16 న ఏజెన్సీ కేంద్రమైన ఉట్నూర్ లోని కేబి కాంప్లెక్స్ లో పేదరిక నిర్మూల న సంస్థ (వెలుగు) అనే నా మంతో ప్రాజెక్ట్ ను ప్రారంభించ డంతో ఆనాటి రిక్రూట్మెంట్ ల లో జాదవ్ గోవిందరావు ఫస్ట్ బ్యాచ్ సిసిగా ఉద్యోగ బాధ్యత లు చేపట్టి అంచలంచెలుగా ఇ ష్ట పడి కష్టపడి ఒక్కొక్క మెట్టు పైకి ఎదుగుతూ సీసీ, ఏపిఎం, డిపిఎం, పిఎం విధులు నిర్వ హిస్తూ ఏపీడిగా స్థాయికి ఎదిగి నేడు సొంత ఆదిలాబాద్ జి ల్లా అడిషనల్ డిఆర్డిఏ గా పద వి బాధ్యతలు చేపట్టారు. గత 24 సంవత్సరాలలో ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలోని ఆసి ఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జిల్లాల పై గ్రామీణ పేదరిక ని ర్మూలన సంస్థ పేదరిక నిర్మూ లన కోసం అమలు చేస్తున్న సేర్ప్ పథకాల పై మంచి పట్టు ఉన్న అధికారిగా గుర్తింపు తె చ్చుకున్నారు. గతంలో ఉట్నూ ర్ డిపిఎం ఏపీడిగా విధులు ని ర్వహించే రోజులలో గోవింద రావు అంటే ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న సేర్ఫ్ ఉద్యోగులకు గోవింద రావు ఏపిడి అని తెలి యని వారు ఎవరు ఉండక పో వచ్చు. నిధుల పట్ల అంకితా భావంతో నిర్వహిస్తారని, ఎటు వంటి బంధు ప్రతి లేకుండా ని స్వార్థంగా అందరిని సమానం గా ఉద్యోగులకు గౌరవిస్తారని, తప్పులు చేస్తే అదే స్థాయిలో క ఠినంగా వ్యవహరిస్తారని, జాద వ్ గోవిందరావుకు ఉమ్మడి జి ల్లాలో పేరు ఉంది. విధుల పట్ల పని విషయంలో ఎప్పటికీ ఎవ రితో రాజీపడిన వ్యక్తిగా కఠినం గా ఉంటారని పేరు ఉన్న అధి కారిగా గుర్తింపు తెచ్చుకున్నా రు.

# నూతన అధ్యక్షులను సన్మానించిన బిజెపి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





**బెల్లంపల్లి, మార్చి 28(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన అంకం శివ, వైస్ ప్రెసిడెంట్ గజం అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి సిరిపల్లి సునీల్ కుమార్ కార్యనిర్వాహక సభ్యులు అద్దూరి ప్రతాప్ లను సన్మానించిన అనంతరం ప్రధాన కార్యదర్శి చేను రవిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారుమాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో ఎన్నో కేసులు వచ్చినప్పటికీ ఏ ఒక్క అపరాధికి శిక్ష పడకుండా కాపాడుతున్నటువంటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సమాజంలో న్యాయవాదులకు ఉన్నటువంటి ప్రత్యేక బాధ్యతలు గుర్తు చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదులు సమాజంలో ఒక కీలక పాత్ర పోషిస్తారు, న్యాయం, సమానత్వం,చట్టబద్ధమైన పాలనను నిర్ధారించడంలో సహాయపడతారు. న్యాయవాదుల ప్రాముఖ్యతను మరింతగా వివరిస్తూ న్యాయం సమానత్వం న్యాయవాదులు ప్రతి ఒక్కరికీ చట్టం ముందు సమానంగా ఉండాలని న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు జిదుల రాములు, బెల్లంపల్లి నియోజకవర్గస్థాయి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, ఎస్సీ మోర్చ కార్యదర్శి కళ్ళేపల్లి నవీన్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, భూత్ అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్, గౌడ్ షేక్ బాబా, కోదాటి కళావతి, చింతకింది లావణ్య, తోటపల్లి ఓం సాయి, గాదే సూర్య తేజ, కునిరాజుల అరవింద్, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం సుప్రీం తీర్పు వల్లే వర్గీకరణ బిల్లు

## కూడల స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** అమరుల త్యాగాలు సుప్రీంకోర్టు తీర్పువల్లి నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధ్య మైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడాల స్వామి స్పష్టం చేశారు.అదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్రం లో కొమరం భీమ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చా ర్జి, దర్శనాల పోచన్న మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ విజయోత్సవాల్లో భాగంగా, మందకృష్ణ మాదిగ కు పాలా భిషేకం, ఏర్పాటుచేసిన ఈ కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు కూడల స్వామి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాటం విజయం సాధించాము అంటే అది కేవ లం మంద కృష్ణ మాదిగ పటి ష్టమైన పోరాట ఫలితమే అని గర్వంగా చాటి చెబుతూ, అమ రుల ప్రాణత్యాగం ఎస్సీ వర్గీకర ణ వారికి అంకితం, 30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో ఈ కేంద్రం నుండి ఎందరో





ఉద్యమకారుల శ్రమ, కష్టం ,త్యాగం ఎంతో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశా రు, వచ్చిన రిజర్వేషన్ అవకా శాలను మన జాతి బిడ్డలకు ఉన్నత చదువులు చదివించేం దుకు ప్రతి ఒక్కరూ ముందుకొ చ్చి రాజకీయంగా సంక్షేమ రం గాలలో మనకు రావలసినటు వంటి అవకాశాల మీద దృష్టి పెట్టి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఇదే చైతన్యంతో ఉత్సాహంతో ఉ ద్యమ స్ఫూర్తితో మరింత ముం దుకు సాగాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, మండల ఇన్చార్జి, దర్శనాల పోచన్న మా దిగ, పెద్దింటి అశోక్ మాదిగ, కడదారపు ఆషన్న మాదిగ, మక్కెర ప్రభాకర్, పెంటపర్తి శ్రీనివాస్, తోట గౌతమ్ పెంట పర్తి నవీన్, ఆశన్న తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అదిలాబాదులో రైతు సత్యాగ్రహ దీక్ష

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లు అమలు చేయాలి.. బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెం టీలను తక్షణమే అమలు చేసి రైతులను ఆదుకోవాలని బిజె పి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానం దం డిమాండ్ చేశారు. శుక్రవా రం అదిలాబాద్ కలెక్టరేట్ ఎదు రుంగా రైతులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. భారతీయ జ నతా పార్టీ రైతుల పక్షాన ఈ రో జు రైతు సత్యాగ్రహ దీక్షలు చేపట్టిందన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, తెలంగాణలో ఫస ల్ బీమా యోజన అమలు, రై తుబంధు, అకల వర్షాలు వల్ల నష్టపోయిన రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట దీక్షా శిబిరం లో రైతుల తరఫున బిజెపి అధ్యక్షులు బ్రహ్మానందం మాట్లాడుతూ రైతులపై ఎటువంటి చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వం ఇ ప్పటి వరకు రెండు లక్షల రుణ మాఫీ చేయలేదని,చాలామంది రైతులకు రుణ మాఫీ కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు వరకు ఫసల్ బీమా పథ కాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయట్లేదని, అకాల వర్షాల ద్వారా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పటీ వరకు కల్పించలేదని అన్నారు. తెలం గాణలో ప్రతిరోజు ఒక రైతు ఆ త్మహత్య చేసుకోవడానికి కార ణమైన ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. లేని



పక్షంలో ఇచ్చిన హామీల ను నెరవేర్చి రైతులని ఆదుకో వాలని భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ తరఫున జిల్లా అ ధ్యక్షులు బ్రహ్మానందం డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాష్ట్ర జి ల్లా పదాధికారులు మండలాల నుండి రైతులు, బిజెపి నాయ కులు బన్ని, దయాకర్, సంతో ష్. విజయ్, శ్రీనివాస్, రవి, కృ ష్ణ, యాదవ్, జోగు రవి, బా బారావు పటేల్, సూర్య, తది తరులు కార్యకర్తలు పాల్గొన్నా రు.



## నిరసన తెలిపిన
# జమాతే ఇస్లాం హింద్

**మందమర్రి, మార్చి 28 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని రెండవ జోన్ మజీద్ కేంద్రంగా శుక్రవారం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం నడుచుకుంటుందని అన్నారు. తమ పవిత్ర స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని పార్లమెంట్ వేదికగా బిల్లు ప్రతిపాదన చేయడం జరుగుతుందని అన్నారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు వ్యతిరేకిస్తోందని తెలుపుతూ అందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ శాంతియత గళం వినిపిస్తున్నటల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షరీఫ్, యాకూబ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లు సవరణ కోసం న్యాయ పోరాటం

**కడెం,మార్చి 28 (ప్రజా జ్యోతి):** కడెం మండలం ఎలగడప గ్రామంలో వక్ఫుబిల్ సవరణ వెనక్కి తీసుకోవాలని శుక్రవారం ముస్లిం మైనార్టీ నాయకులు,పెద్దలు,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.వక్ఫ్ బిల్ సవరణ పార్లమెంటులో ఆమోదిస్తే, ముస్లిం నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సదర్ తురబ్, మౌలానా, మహమ్మద్ సలీం, అబ్దుల్ రహీం ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

### మతసామరస్యాన్ని పెంపొం దించే విధంగా పండుగల ని ర్వాహణ

### పోలీస్ హెడ్ కోటర్స్ లో ము స్లిం పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు

### సిబ్బందికి అందరికీ ముందుగా పండుగ శు భాకాంక్షలు తెలియ జేసిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** సోదర భావంతో అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావ రణంలో పండుగలను జరుపు కోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. శు క్రవారం స్థానిక పోలీస్ ఏ ఆర్ హెడ్ క్వా ర్టర్స్ లో ముస్లిం పో లీస్ సిబ్బంది కి ఏర్పాటు చేసి న ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పా ల్గొన్నారు. ఈ సందర్భంగా సి బ్బంది అందరూ సోదర భావం తో ప్రతి ఒక్కరూ ఐక్య మత్యం గా ఉండాలని, శాంతి సామ ర స్యాలతో సంతోషకర జీవితా న్ని గడపాలని ఎస్పీ అఖిల్ మ హాజన్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమిం చారు. కలిసికట్టుగా ప్రజల సేవ ల కోసం శాంతిభద్రతలను పరి రక్షిస్తూ కృషి చేద్దామన్నారు. అ నంతరం సిబ్బందితో కలిసి భో జన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్నారు. సిబ్బంది అందరి కీ ముందుగానే పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో డిఎస్పీలు పోతా రం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లు వేసి గెలిపిస్తే కోట్లకు ఆశ పడతారా?

### సిసిఐ ఫ్యాక్టరీ పు నరుద్ధరణ కు స్థానిక ఎంపీ ఎమ్మెల్యే లు కృషి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** ఓట్లు వేస్తే కోట్లకు ఆశ పడతారా స్థానిక బిజెపి ఎమ్మెల్యే, ఎం పీ తమ వైఖరిని మార్చు కోవా లని, జిల్లా ప్రజల చిరకాల స్వ ప్నమైన సిసిఐ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధ రించాలని, ఈ విషయమై గతంలో బీజేపీ ఇచ్చిన హామీ ని నెరవేర్చి జిల్లా అభివృద్ధికి సహకరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సిసిఐ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ఆయన ఫ్యాక్ట రీని సందర్శించారు.పోలీసులు నేతలను ఫ్యాక్టరీ లోనికి వెళ్ళ కుండా అడ్డుకున్నప్పటికీ లోని కి వెళ్లి పరిశీలించారు. సిసిఐ ని పునః ప్రారంభించేంత వరకు కేంద్రం విధానాలపై పోరాడతా మని, నేతలు పెద్ద ఎత్తున ని నాదాలు చేశారు. అనంతరం అక్కడి నుండి బైక్ ర్యాలి చేప ట్టారు. బీజేపీయేతర రాజకీయ పార్టీల నేతలు బైక్ ర్యాలిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వై ఖరికి నిరసనగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించా రు. సిసిఐ ఫ్యాక్టరీ నుండి కలె క్టరేట్ వరకు ర్యాలి కొనసాగిం ది. సాధన సమితి ఆధ్వర్యం లో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి వారికి మ ద్దతు తెలియచేశారు. దీక్ష శిబి రం వద్ద ఏర్పాటు చేసిన బహి రంగ సభలో నేతలు పాల్గొని ఫ్యాక్టరీని పునః ప్రరంభించేంత వరకు బీజేపీపై ఒత్తిడి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అం దుకోసం చేపట్టే ప్రతి ఉద్యమం లో పాలు పంచుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ జిల్లలో ఉ న్న ఏకైక ఫ్యాక్టరీ ని ఇరవై యేం డ్ల కిందట మూసివేసి ఇప్పటికీ ప్రారంభించడం లేదని, గతం లో కేంద్ర మంత్రులు సైతం సిసి ఐ ని పునరుద్ధరిస్తామని హామీ లు ఇచ్చినట్లు తెలిపారు. స్థాని క ఎమ్మెల్యే, ఎంపీ సైతం తమ ను గెలిపిస్తే సిసిఐ తెరిపిస్తామ ని హామీ ఇచ్చిన విషయాన్నీ గుర్తు చేశారు. ఫ్యాక్టరీ మూత పడడంతో దాదాపు పదివేల మంది కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్య క్తం చేశారు. వంద సంవత్స రాలకు సరిపడా ముడిసరకు ఉన్న ఫ్యాక్టరీని ప్రారంభించేం దుకు కేంద్రం ఎందుకు సుము ఖత చూపడం లేదని ప్రశ్నిం చారు. కార్పోరేట్ సంస్థలకు ఫ్యాక్టరీని అప్పగించే ప్రయత్నా లను తిప్పి కొడతామని, ఫ్యా క్టరీని ప్రభుత్వమే తిరిగి ప్రారం భించేంత వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశా రు. సిసిఐ సాధన కమిటీ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్య క్రమం లో కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో కన్వీనర్ ఇజ్జగిరి నారాయ ణ, ఈశ్వర్ దాస్, బండి దత్తా త్రి, లంక రాఘవులు, అన్నము ల కిరణ్, పట్టణ అధ్యక్షులు అజయ్, దాసరి దాసరి రమేష్, కస్తాల ప్రేమల,బుట్టి శివకు మార్, యాసం నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్షయ (టీబి) నిర్మూలనకు కంకణ బద్దులు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### అదిలాబాద్ కలెక్టరేట్లో ప్రపంచ టిబి దినోత్సవం

### గోడ పత్రుల ఆవిష్కరణ





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజాజ్యోతి)** ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న క్షయ టీవీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృ షి చేయాలని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్ర వారం ప్రపంచ క్షయ (టిబి) ది నోత్సవం నిర్వహించారు.వరల్డ్ టీబీ డే 2025, వందరోజుల టిబి కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా టీబీ వైరస్ కనుగొన్న ప్రొ ఫెసర్ రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సమావేశం లో మొదట టిబి నివారణ దినోత్స వ పోస్టర్లను ఆవిష్కరించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ టిబి ది నోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడుతూ జిల్లా లో టిబి కేసు ల వివరాలు, ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిబి ముక్తి పంచాయితీలను గుర్తించి వా రికి ధృవ పత్రాలు అందజే శా రు. టిబి వ్యాధితో పోరాడి, టి బి పై గెలిచిన చాంపియన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబర్ట్ కోచ్ సైంటిస్ట్ టీబీ వ్యా ధి కలిగించే క్రిమిని కను గొన్నా రు అని,150 సంవత్సరాలు అయినప్పటికీ మనం ఇంకా పోరాడుతున్నాం మన్నారు. ఆదిలాబాద్ కు చెందిన డాక్టర్ రమా అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఐదుగురు టీవీ రోగులను ను దత్తత తీసుకుని నిక్షయమిత్ర ఆద్వర్యంలో ఆహార భకెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో టిబి లో బాగా పనిచేసిన వారి కి సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా టిబి వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కలెక్టర్ వైద్యసిబ్బంది ని అభినందించారు. ఈ వేస విలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డెరెక్ట ర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యా ధికారి నరేందర్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇద్దరికీ జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు

### ఇద్దరికీ చెరో 600 రూపాయల చొప్పున జరిమానా

### వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పట్టణంలోని బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవిం చిన, అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇద్దరు నిందితులకు ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజి స్ట్రేట్ గుండ రామస్వామి చెరో 600 చొప్పున జరిమానా విధిం చినట్లు ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ సీఐ బి సునీల్ తెలిపారు. గత 25 న పట్టణం లోని రామ్ లీలా మైదానం లో బండి సత్య నారాయణ, కోరుట్ల, స్థానిక డై ట్ కళాశాల మైదానంలో సల్ల రవితేజ చించేరివాడ అనే వ్య క్తులు బహిరంగంగా మద్యం సే విం చినందుకు ఆదిలాబాద్ ఒ కటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిం దని. దీనిని విచారించిన ఆది లాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రే ట్ గురువారం ఇద్దరు నిందితు లకు చెరో 600 చొప్పున జరి మానా విధించినట్లు తెలిపా రు. పట్టణంలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు చో టు చేసుకోకుండా పకడ్బందీగా పెట్రోలింగ్ వ్యవస్థను అమలు పరు స్తున్నట్లు తెలిపారు. ఎ లాంటి అత్యవసర పరిస్థితు ల్లోనైనా డయల్ 100 కి సంప్ర దించాలని ప్రజలకు విజ్ఞప్తి చే శారు.



# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అనిచి వేస్తాం

**ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి**
**చట్టాన్ని చేతిలోకి తీసుకునే వా రిపై పోలీసు చర్యలు తప్పవు**
**ముకుమ్మడి దాడి, కిడ్నాప్ కేసులో 9 మంది పై కేసు న మోదు, ఆరుగురి అరెస్ట్**
**మూడు ఆటోలు, మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం**
**బాధితుని వివస్త్రున్ని చేసి కొ ట్టిన నిందితులు**
**ప్రధాన నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం అరెస్టు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు**
**ఆలస్యంగా ఫిర్యాదుతో కేసు నమోదు, దర్యాప్తు**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వహించకుండా ఉక్కు పా దంతో అణచి వేస్తామని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రె డ్డి తెలిపారు. రౌడీయిజాన్నిని ర్వహిస్తే గాని, చట్టాన్ని చేతిలో తీసుకున్న వారిపై కఠిన పోలీ సు చర్యలు తీసుకో బడతా యని హెచ్చరించారు.

### వివరాలు ఇలా ఉన్నాయి

బంగారు గూడ కు చెందిన షేక్ ఇజాస్, షేక్ సలీం ఏ క్రైంచి స లీం, షేక్ మ–జీబ్ ఏ ముజ్జు, మసూద్ నగర్ కు చెందిన షేక్ సోహెల్ ఏ పాడు, రాహేల్, ఖానాపూర్ కాలనీ కి చెందిన హ సీబుల్లా ఏ లతీఫ్, మహాలక్ష్మి వాడకు చెందిన అమర్ ఛాఉ స్, సయ్యద్ జుబేర్, సలీంలు ఈనెల 26 న స్థానిక అదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో బం గారిగూడకు చెందిన బాధి తుడు సయ్యద్ జహీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, విచారణ చే పట్టగా గత జనవరి 8 న అది లాబాద్ వినాయక చౌక్ ప్రాంతంలో బాధితున్ని షేక్ ఇజాజ్ అనే వ్యక్తి ఆటోలో కిడ్నాప్ చేసి షేక్ సలీం, ఇంటిలో బంధించి బాధితున్ని వివస్త్రున్ని చేసి 9 మంది నిందితులు కలిసి కొట్టా రని తెలిపారు. ఈ వ్యవహారం అంతా వీడియోలలో చిత్రీకరిం చి సోషల్ మీడియాలలో పోస్ట ల్ చేసి బాధితున్ని అవమాన పరచడం జరిగింది అని తెలి పారు. బాధితుడు ఆలస్యంగా ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చి న ఉదాంతాన్ని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వివరించారు. బాధితున్ని తీవ్రంగా బాధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపేస్తామంటూ బెదిరిం చిన వీరందరి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోల ఆధారంగా బాధ్యతలు ఫిర్యాదు మేరకు అవమానించిన కొట్టిన కిడ్నాప్ చేసిన వారందరి పై కేసులు న మోదు చేయడం జరిగిందని తె లిపారు. వీరందరి పై ఆదిలా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రై మ్ నెంబర్ 84/25 తో అం డర్ సెక్షన్ 126(2),127(2), 140 (3)133, 115(2),351(3) బి.ఎన్.ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడి దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. చ ట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు స మానమేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆదిలా బాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. సంఘవ్యతిరేక కార్యక్రమాలు, చట్టవ్యతి రేక పనులు, చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారందరిపై పోలీసు చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయబడతాయని తె లిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు షేక్ సలీం ఏ క్రైంచి సలీం పై ఇదివరకే ఆదిలాబాద్ జిల్లా లో మర్డర్ కేసు, ఆమ్స్ కే సులో నిందితుడుగా ఉన్న వి షయాన్ని తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇ తన్ని అతి త్వరలో పట్టుకోవ డం జరుగుతుందని తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**కఠిన ఖచ్చితమైన నియమాలతో ఉపవాసం**
**రోజంతా ఎటువంటి అన్నపానీయాలు లేకుండా ఆచరించడం అభినందించాల్సిన విషయం**
**పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
**మత సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందులు**
**అన్ని మతాల సారం ఒక్కటే**
**మంచి మానవత్వం మనుషులంతా సోదర భావంతో మెలగాలని**
**బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్**



**బోథ్, మార్చి 28 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రం లోని జామ మస్జీద్ లో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ పార్టీకి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలకు, యువకులకు ఖజూర్ తినిపిస్తూ రోజా ని విరమింప చేశారు. తదనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అంత ముస్లిం సోదరులందరు ఆహారం తీసుకోకుండా దాదాపు 15 గంటలు కనీసం నీరు కూడా తాగకుండా రోజా చేపడతారని రంజాన్ సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసిప్షన్‌ల పాత్ర కీలకమైనది






**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**
**బాధితుల ఫిర్యాదులను స్వీక రించి సత్వర పరిష్కారం అం దించే దిశగా కృషి చేయాలి**
**పోలీస్ స్టేషన్ లలో బాధితుల పట్ల గౌరవంగా వ్యవ హరించాలి**
**న్యాయంగా విచారణ జరిపి, దర్యాప్తు రిపోర్ట్ ను రిసెప్షన్ ల వద్ద పొందుపరచాలి**
**విలేజ్ పోలీస్ ఆఫీసర్ దర్యా ప్తు నివేదికను సమర్పించే లా చూసుకోవాలి**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 28, (ప్రజాజ్యోతి)** ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్ ల పాత్ర కీలకంగా వ్య వ హరిస్తుందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. శుక్రవారం జిల్లా వ్యాప్తం గా ఉన్న రిసెప్షనిస్టులతో స మావేశం ఏర్పాటు చేసి, సం బంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అం దించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సిబ్బంది బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన వెం టనే పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ వ ద్ద విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు అప్పగించి సరైన దర్యాప్తును కొనసాగించి, అదేవిధంగా సం ఘటనా స్థలంలో ఉన్న సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసి వారి సంతకాలతో కూడిన రి పోర్టును రిసెప్షనిస్టు కు అందజేయాలని, ఒకవేళ రాజీ పొం దితే రాజీ పత్రంపై ఇరు వర్గాల వారి సంతకాలు, సాక్షుల సం తకాలతో కూడిన పత్రాలను న మోదు చేసుకొని ఉండాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న ప్రతి గ్రామంలో ఒక విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఉండే వి ధంగా చూసుకుంటూ వారికి రి సెప్షన్ ఎంక్వైరీ ఫిర్యాదులను అందించి దర్యాప్తు నివేదికల ను సరైన సమయంలో అందిం చే విధంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు పర్యవేక్షిం చాలని తెలిపారు. బాధితులే ఫిర్యాదును రాసే విధంగా చూ సుకోవాలని తెలిపారు, ఏ గ్రా మంలో కూడా పంచాయతీలు నిర్వహించకుండా పోలీసులు సరైన న్యాయం చేసే విధంగా విధులను నిర్వర్తించాలని సూ చించారు. ఎంక్వయిరీ చేసిన అధికారి తన దర్యాప్తు తో పా టు సెల్ఫీ తో కూడిన ఛాయా చిత్రాన్ని రిపోర్టులో పొందు పర చాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్క ఫి ర్యాదు ను ఆన్ లైన్ లో నమో దు చేసి దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. నెలలో ప్రతివారం సిఐ స్థాయి అధికారులు తమ పోలీస్ స్టేషన్ లో జరిగే రిసెప్ష న్ వర్టికల్ పై ప్రత్యేక చొరవ తీ సుకొని సమీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెష ల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, డిసి ఆర్బి సీఐ పాండే రా వు, రిసెప్షనిస్టులు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.